నీలగిరి వార్త
మన కోసం మన వార్త



# పల్లె పల్లెకు ప్రజాపాలన..

## పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం

- గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులకు దిక్కేలేదని విమర్శ

పల్లె పల్లెకు ప్రజాపాలన..

పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం

**సిద్దిపేట,ఆగస్టు 25: నీలగిరి వార్త::**

బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అర్హులకు అందలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో 'పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కారులకు సూచించడం జరిగింది. జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించడం జరిగింది. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునివ్వడం జరిగింది. గొల్లగూడెం గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచులు స్వరూప, బాబిత, మౌనిక, స్వతంత్ర, చంద్రయ్య, మండల డివిజన్ జిల్లా స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,ఆగస్టు 25: నీలగిరి వార్త::**

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

...మిగతా 2 లో...

# ఫీజులే చెల్లించరు...

## విదేశీ విద్య ఎలా వస్తుంది

- లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా
- ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు



**హైదరాబాద్,ఆగస్టు 25: నీలగిరి వార్త:**

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్ప దమని ఎద్దేవా చేశారు. ...మిగతా 2 లో...

# విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు...

- ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం




## త్వరత్వరగా మూసీ ...

# భూసేకరణ...



**హైదరాబాద్,ఆగస్టు 25: నీలగిరి వార్త:**

మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించు కోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ
- అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం

# తెలంగాణ మోడల్‌లో కులగణన

- జనగణనలో కులగణన విధానం సరిగా లేదు
- ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు
- ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ





**న్యూఢిల్లీ,ఆగస్టు 25( ప్రజాక్రాంతి):**

జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ...మిగతా 2 లో...



# కొండా సురేఖ, చిన్నారెడ్డల ఔట్ ?

- ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం
- నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు
- పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి
- కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ
- పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి
- కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు
- మీడియా సమావేశంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి

**హైదరాబాద్,ఆగస్ట్25: నీలగిరి వార్త:**

కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిఓణు ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్ కుమార్ గౌడ్‌కు అందజేశారు.

...మిగతా 2 లో...





# భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

- గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం
- కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?



**న్యూఢిల్లీ,ఆగస్టు 25: నీలగిరి వార్త:**

కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నేను చేయాలనుకున్నంత కాలం పనిచేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపోతున్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. ...మిగతా 2 లో...

# తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక





**తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా**

**దేవరకొండ నీలగిరి వార్త**

గిరిజన సర్పంచ్ల సమస్యల సమస్యలను పరిష్కరించడంతోపాటు గిరిజన అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచుల సంఘం కార్యనిర్వాహక అధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్ అన్నారు. మంగళవారం హైదరాబాదు సోమాజిగూడ లోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ గిరిజన సర్పంచ్ సంఘం రాష్ట్ర ఆవిర్భావ సదస్సులో దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ ని రాష్ట్ర అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు(వర్కింగ్ ప్రెసిడెంట్) గా వారిని నియమించారు. అనంతరం కొర్ర రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనుల సమస్యలు అనేకంగా వెనుకబడి ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో గిరిజన సర్పంచ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో బంజారా సామాజిక వర్గానికి చెందిన సీనియర్ శాసనసభ్యులలో ఒకరికి క్యాబినెట్ మినిస్టర్ గా అవకాశం కల్పించాలని వారు అన్నారు.గిరిజన గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక నిధులు కేటాయించాలని,సర్పంచ్ ల గౌరవ వేతనాన్ని 30 వేలకు పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## దేవరకొండ మునిసిపాలిటీ ఆధ్వర్యంలో వన మహోత్సవం

**ఇంటింటికి మొక్కలను పంపిణీ చేస్తాం**

**90 వేల మొక్కలను నాటడమే ధ్యేయం**

**దేవరకొండ నీలగిరి వార్త**

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి పరిరక్షించాల్సినటువంటి అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజా వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం దేవరకొండ ఖిల్లా లో 50 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవరకొండ మునిసిపాలిటీ పరిధిలో 90,000 మొక్కలను నాటాల్సినదిగా ఉండగా ఎక్కడెక్కడ మొక్కలు నాటాల్సింది గుర్తించి ఇంటింటికి మొక్కలను అందిస్తామని రోడ్డు వెంట ఇరువైపులా మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కమిషనర్ రామదుర్గారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే మొక్కలను నాటాల్చి ఉండగా ఎలినో ప్రభావం కారణంగా ఆలస్యమైందని అన్ని ప్రాంతాలలో నేటి నుండి మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వాటిని సంరక్షించే బాధ్యత సైతం మునిసిపల్ తో పాటు వార్డు ప్రజలు ప్రత్యేక చర్యలు చేపడతారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ ఏ. సంజీవయ్య, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, పర్యావరణ పరిరక్షణ అధికారి శక్రు నాయక్ ,ఏ ఈ రాజు, అర్చన, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్, జగమంతు వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు ఆర్పీలు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), దేవరకొండలో ఓరియంటేషన్ డే






**దేవరకొండ నీలగిరి వార్త**

విద్య ద్వారానే వికాసంతో పాటు ఉన్నత మైన శిఖరాలను అధిరోహించేటువంటి అవకాశం కేవలం విద్యకు మాత్రమే ఉందని దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామావత్ అన్నారు. మంగళవారం నాడు ప్రథమ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా "ఓరియంటేషన్ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ విద్యా విధానం, అకాడమిక్ కార్యకలాపాలు, కళాశాలలో అందుబాటులో ఉన్న వివిధ వనరులు, నియమ నిబంధనలు, విద్యార్థుల బాధ్యతలు తదితర అంశాలపై నూతన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఉన్నత విద్య అనేది కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడానికి మాత్రమే కాకుండా, జ్ఞానం, నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునే ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు.విద్యార్థులు తరగతి గది బోధనతో పాటు గ్రంథాలయం, ప్రయోగశాలలు, డిజిటల్ వనరులు, సాంకేతిక సదుపాయాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సూచించారు.అలాగే సమయపాలన, తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావడం, కళాశాల ప్రాంగణంలో క్రమశిక్షణ పాటించడం, అధ్యాపకులు మరియు తోటి విద్యార్థులను గౌరవించడం, వంటి అంశాల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థుల హక్కులతో పాటు వారి బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అకాడమిక్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ, కళాశాలలో విద్యార్థుల విద్యా ప్రగతికి అనుసరించే అకాడమిక్ విధానం, తరగతుల నిర్వహణ, హాజరు, అంతర్గత మూల్యాంకనం, పరీక్షా విధానం, అసైన్మెంట్లు, సెమినార్లు, ప్రాజెక్టులు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.కోటయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డా. కె.పృథు, డా.ఎం.ప్రభాకర్, డా.వి. మకట్లాల్, డా.కె.రేణుక తదితర అధ్యాపకులు, ప్రథమ సంవత్సరం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నడిగూడెం మండల వార్డు మెంబర్ల ఫోరం కమిటీ అధ్యక్షులుగా మిరియాల శ్రీను ఏకగ్రీవ ఎన్నిక

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

నడిగూడెం: నడిగూడెం మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మిరియాల శ్రీను వార్డు మెంబర్ల ఫోరం కమిటీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని జిల్లా ఇన్‌చార్జ్ షేక్ నజీర్ పాషా చేతుల మీదుగా అందజేశారు.మండలంలోని వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణతో పాటు గ్రామాల అభివృద్ధిలో వార్డు మెంబర్ల పాత్రను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని నూతన మండల అధ్యక్షుడు మిరియాల శ్రీను తెలిపారు.

సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ షేక్ నజీర్ పాషా మాట్లాడుతూ, వార్డు సభ్యుల ఐక్యతకు, వారి సమస్యలను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడానికి ఫోరం సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. మిరియాల శ్రీను నాయకత్వంలో నడిగూడెం మండల ఫోరం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ నాయక్‌తో పాటు నడిగూడెం మండలంలోని పలువురు వార్డు మెంబర్లు పాల్గొన్నారు. మిరియాల శ్రీను ఏకగ్రీవంగా మండల అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పలువురు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు మరియు నాయకులు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.





# మద్దిరాల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

**సెప్టెంబర్ 9న వరంగల్ లో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి జాతీయ సదస్సును విజయవంతం చేయాలి సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కోసం ఉద్యమాన్ని నిర్మిద్దాం**

**మద్దిరాల నీలగిరి వార్త ఆగస్టు 26**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించడం జరిగినది మద్దిరాల మండలం మద్దిరాల గ్రామంలో మంగళవారం నవ సమాజ నిర్మాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం కొడిశాల లింగయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మండల ఇన్చార్జ్ బచ్చల కూర ప్రసాద్ మాదిగ కో ఇన్చార్జి బొడ్డు కుటుంబరావు మాదిగ లు హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధించడం ద్వారా దళిత సమాజంలో ఎన్నో సంవత్సరాలుగా అంతర్గతంగా టిపేరుకుపోయిన సమానతలు క్రమంగా తొలగిపోతున్నాయని తెలిపారు ఇప్పటివరకు అవకాశాలకు నోచుకోని మాల మాదిగ తదితర ఎస్సీ ఉపకులాలకు సముచిత అవకాశాలు లభించే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు అనంతరం నూతనంగా ఎన్నికైన మద్దిరాల ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాంపాక పృధ్వీరాజ్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో అధ్యక్ష పదవికి ఎన్నుకున్నటువంటి ఎమ్మార్పీఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు నాకు దక్కిన ఈ అవకాశాన్ని తూచా తప్పకుండా శిరసా వహిస్తూ సీనియర్ నాయకుల సలహాలు సూచనలు పాటిస్తూ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తారని ప్రమాణం చేస్తున్నాను అని అన్నారు



కమిటీలో ఎన్నికైన వారు (1) అధ్యక్షులుగా రాంపాక పృధ్వీరాజ్ మాదిగ (2) ఉపాధ్యక్షులుగా నాగల్లి నగేష్ (3) ప్రధాన కార్యదర్శిగా రాంపాక ఉపేందర్ మాదిగ (4) అధికార ప్రతినిధిగా రాంపాక పరమేష్ మాదిగ(5) కార్యదర్శిగా గోల్కొండ మహేష్ మాదిగ ఎన్నికైనారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాంపాక సత్తయ్య మాదిగ సీనియర్ నాయకులు గోల్కొండ సూరయ్య మాదిగ రాంపాక పురుషోత్తం మాదిగ మందుల వెంకన్న మాదిగ రాంపాక అంబేద్కర్ మాదిగ మందుల వినీత్ మాదిగ రాంపాక మురళి మాదిగ రాంపాక బాబురావు మాదిగ బత్తిని యాదగిరి రాంపాక భవానందరాజు మాదిగ వంగూరి వినయ్ మాదిగ రాంపాక సోమయ్య మాదిగ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మృతి సిపిఎం పార్టీకి రైతు సంఘానికి తీరని లోటు

**రైతు సంఘం,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అఖిలభారత రైతుసంఘం జాతీయ ఉపాధ్యక్షులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఆశయా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి.**

**రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి ఆశయలను సాధించుట కోసం ముందుకు తీసుకెళ్లాలి.**

**సిపిఎం పార్టీ మండలకార్యదర్శి కామ్రేడ్ బుర్రి శ్రీరాములు**



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 25**

మునగాల:కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి తన జీవితాంతం కమ్యూనిస్టు ఉద్యమానికి రైతాంగ పోరాటాలకు అంకితమై పని చేశారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన మల్లారెడ్డి సంతాప సభలో కామ్రేడ్ మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సంతాపాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేట తాలూకా లో రైతాంగ ఉద్యమాలు నిర్వహించి రైతాంగ సమస్యలపై ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక విశ్లేషణలు చేసి వ్యవసాయ రంగ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలను నడిపారని అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని అనేక రైతాంగ ఉద్యమాలు పోరాటాలు నిర్వహించారని.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం. రైతు సంఘం మండల అధ్యక్షుడు చందా చంద్రయ్య, రైతు సంఘం నాయకులు బోళ్ల కృష్ణారెడ్డి, గోగిరెడ్డి మల్లారెడ్డి, సిపిఎం మండలకమిటీసభ్యులు మండవ వెంకటాద్రి, సరికొండ నాగరాజు, గొల్లపూడి కనకయ్య, గడ్డం వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు

**కూకట్ పల్లి నీలగిరి వార్త..**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికార నిర్మాణాల్లో ఉన్న భవనాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మరం చేసింది. సీఎంసీ కమిషనర్ సృజన ఆదేశాల మేరకు మంగళవారం రోజు మూడు జోన్లలో ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టారు. ఈ చర్యల్లో భాగంగా మొత్తం 17 అనధికార నిర్మాణాలను కూల్చివేశారు. ఇందులో శేరిలింగంపల్లి జోన్‌లో 7, కూకట్‌పల్లి జోన్‌లో 2, కుత్బుల్లాపూర్ జోన్‌లో 8 నిర్మాణాలను కూల్చివేశారు. కూల్చివేత చర్యలతో పాటు, గుర్తించిన అనధికార నిర్మాణాలకు సంబంధించి 11 యూసీ నోటీసులు జారీ చేశారు. అలాగే మై క్యూర్, ప్రజావాణి వినతులు మరియు అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహించిన తనిఖీల ద్వారా మొత్తం 54 అనధికార నిర్మాణాలను గుర్తించారు. అనధికార నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో అవసరమైన చర్యలు చేపట్టే విధంగా గుర్తింపు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రక్రియను నిరంతరం కొనసాగిస్తున్నామని అధికారులు తెలిపారు. అనధికార నిర్మాణాలపై ప్రతిరోజూ క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేపట్టి, వాటిని గుర్తించడం, నిబంధనల ప్రకారం సకాలంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు తీసుకోవడం కోసం సంబంధిత టౌన్ ప్లానింగ్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. భవన నిర్మాణ నిబంధనల అమలును బలోపేతం చేయడంతో పాటు, ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మూడు జోన్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను సీఎంసీ నిరంతరం పర్యవేక్షించనుంది.





# తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో వేగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

**గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం**

**గ్రామ సర్పంచ్. అంతగిరి పల్లి ప్రభాకర్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**



మండల కేంద్రంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రతి పేద కుటుంబం నిర్మించుకున్న విధంగా చర్యలు చేపడుతున్నామని గ్రామ సర్పంచ్ ప్రభాకర్ తెలిపారు ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వాటిలో 80 శాతం పూర్తి చేశారని మిగతా 20 శాతం ఇండ్లను కూడా పూర్తి చేస్తామని తెలిపారు ప్రస్తుతం గ్రామంలో ఇల్లు నిర్మించుకునే వారికి మళ్లీ కొత్తగా ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా ప్రస్తుతం. దన్నారం స్వర్ణలత భర్త సామేలు, ఉప్పరి కిష్టయ్య, గన్నారం గౌరమ్మ భర్త బోగయ్య ముగ్గురికి ఇందిరమ్మ ఇండ్లకు గ్రామ కార్యదర్శి భానుప్రియ ఆధ్వర్యంలో ముగ్గు వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు అదేవిధంగా గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నవాబు పేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకటరెడ్డి కృషితో వచ్చే విడతలో మరి కొంతమంది పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు గ్రామంలో ప్రతి బీద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ప్రతి కుటుంబం తమ సొంతింటి కల నెరవేర్చుకునే విధంగా ముందుకు సాగుతామని గ్రామ సర్పంచ్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్,సికిందర్ రెడ్డి, మహేందర్, వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణలో పరిహారం చెల్లింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలి







**,రాష్ట్ర నీటిపారుదల, ఆహార - పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి.**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా చేపట్టిన భూ సేకరణలో పరిహారం చెల్లింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, ఆహార - పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో భూసేకరణ, పునరావాసం--పునరావాస పునరుద్ధరణ, అటవీ అనుమతుల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భూసేకరణ పరిహారం చెల్లింపులకు సంబంధించి అమలులో ఉన్న నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హతలను పరిశీలించి జిల్లాల వారీగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని తెలిపారు. అర్హత కలిగిన భూ నిర్వాసితులకు/భూ యజమానులకు పరిహారం చెల్లింపుల ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగంగా పూర్తి చేయాలని, ఇంజనీర్ లు సంబంధిత శాఖల సమన్వయంతో వేగవంతంగా పని చేయాలని తెలిపారు. ఈ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పరిహారం చెల్లింపుల కోసం సుమారు 6 వేల కోట్ల రూపాయల నిధులను విడుదల చేయనున్నందున, అర్హత కలిగిన కేసులను గుర్తించి, అవసరమైన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ పరిహారం చెల్లింపులకు సంబంధించి ప్రతి కేసుకు టోకెన్ నంబర్ జనరేట్ చేసి, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించాలని తెలిపారు. భూసేకరణ పరిహారం చెల్లింపులు, అర్హత నిర్ధారణ, ఇతర సాంకేతిక/పరిపాలనా సమస్యలు ఎదురైన పక్షంలో సంబంధిత అధికారులు ప్రధాన కార్యాలయాన్ని సంప్రదించి సమస్యలను వెంటనే పరిష్కరించు కోవాలని తెలిపారు. నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని, పి.డి. ఖాతాలో ఉన్న నిధులను వెంటనే భూ యజమానులకు చెల్లింపులు చేయాలని తెలిపారు. భూసేకరణ, ఆర్ ఱ ఆర్, అటవీ భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను నిర్దేశిత కాలవ్యవధిలో పరిష్కరించి అభివృద్ధి ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా భూసేకరణ పురోగతి, పరిహారం చెల్లింపులు, ఆర్ ఱ ఆర్ చర్యలు, అటవీ భూములకు సంబంధించిన అనుమతులు, పెండింగ్ సమస్యపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువల నిర్మాణంలో భాగంగా సేకరించిన భూముల యజమానులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించడం, అటవీ శాఖ సంబంధిత అనుమతుల పనుల వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వెంకటాచారి, వ్యవసాయ శాఖ అధికారి కవిత, సి పి ఓ వెంకటేశ్వర్లు, నఫీజ్ పాతిమ,భూ సేకరణ, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండో--నేపాల్ ఏరోస్కేట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో మియాపూర్ కెనరీ స్కూల్ విద్యార్థి ప్రతిభ..

**రెండు స్వర్ణ పతకాలు సాధించిన పాటిబండ్ల నవనీత్..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

నేపాల్‌లోని పోఖరాలో ఆగస్టు 17 నుంచి 23, 2026 వరకు నిర్వహించిన తొలి ఇండో--నేపాల్ ఏరోస్కేట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో మియాపూర్ కెనరీ స్కూల్ విద్యార్థి పాటిబండ్ల నవనీత్ అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించాడు. ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలో నవనీత్ తన ప్రతిభ, నైపుణ్యం, పట్టుదలతో ఆకట్టుకున్నాడు. టీమ్ ఈవెంట్‌లో ఒక స్వర్ణ పతకంతో పాటు, వ్యక్తిగత విభాగంలో మరో స్వర్ణ పతకం సాధించి విశేష విజయాన్ని నమోదు చేశాడు. నవనీత్ సాధించిన ఈ ఘన విజయంపై మియాపూర్ కెనరీ స్కూల్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ, అతని కృషి, క్రమశిక్షణ, పట్టుదలను అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. అతని వ్యక్తిగత కోచ్ ఖాదర్ బాషా, స్కూల్ కోచ్ మహేష్ కూడా నవనీత్‌ను అభినందిస్తూ, అతని క్రీడా ప్రస్థానం మరింత విజయవంతం కావాలని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ వేదికపై రెండు స్వర్ణ పతకాలు సాధించిన నవనీత్ విజయం అతని కుటుంబానికి, మియాపూర్ కెనరీ స్కూల్‌కు, కోచ్‌లకు, తెలుగు సమాజానికి గర్వకారణంగా నిలిచింది. యువ క్రీడాకారుడిగా అతను సాధించిన ఈ ఘనత, క్రీడల్లో రాణించాలనుకునే విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.




# హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన





**వికారాబాద్ జిల్లా కలెక్టర్ విపక్తి వారి**

**వికారాబాద్ జిల్లాలోని ఎల్లమ్మ గుడి ఆవరణలో**

**, ఎస్పీ స్నేహ మెహర, రత్నాకర్ జహోర ఐఎఫ్ఎస్సి.**

**డి ఎఫ్ ఓ . విశాల్ బట్టు డీఎఫ్ఓ. తో కలిసి మొక్కలు నాటారు.**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటడంతో పాటు, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కలు నాటేందుకు అనువైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రజలు, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని తెలిపారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం, ట్రీ గార్డులు ఏర్పాటు చేయడం, మొక్కల పెరుగుదలను పర్యవేక్షించడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. హరితహారం కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలనారు. ఈ కార్యక్రమంలలోడా. రత్నాకర్ జౌహరి, ఐఎఫ్ఎస్ ప్రధాన అటవీ సంరక్షణాధికారి (అభివృద్ధి) మరియు డైరెక్టర్ జనరల్, చేఫనా ,శ్రీమతి గడ్డం అనన్య మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి,విశ్వనాథం, రాఘవేందర్, 23వ వార్డ్ కౌన్సిలర్లుసంబంధిత శాఖల జిల్లా అధికారులు, అటవీ శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తవ్వకాలు ప్రదేశాన్ని బిజెపి నేతల పరిశీలన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి  చింతలపూడి కాలువ గట్టు వెంబడి తుపాకులగూడెం రోడ్డు పక్కన కొండలను ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా రాత్రింబవళ్లు తేడా లేకుండా తవ్వేస్తున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఇండుగుల రామకృష్ణ, ఎలుగుబంటి బాలకృష్ణ మంగళవారం మట్టి తవ్వే ప్రదేశాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా కొండలు కాలువ గట్టుల మట్టిని అక్రమంగా తవ్వేస్తూ  లేఅవుట్లలో పూడ్చి కొంతమంది అక్రమంగా అధిక లాభాలు పొందుతున్నప్పటికీ, సంబంధిత అధికారులెవరూ దీనిని కనీసం పట్టించుకోవడం లేదని . గతంలో పీజీఆర్ఎస్ ద్వారా దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని, కేవలం పేరుకే ఫిర్యాదులు తీసుకుంటున్నారే తప్ప క్షేత్రస్థాయిలో ఎలాంటి చర్యలు ఉండట్లేదని వారు ఆరోపించారు. ప్రధాన రోడ్డు పక్కనే కొండలను యథేచ్ఛగా తవ్వుతుండటంతో పాటు, అధికారులకు సమాచారం అందించినా ఎవరూ స్పందించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వ అధికారులు ఈ అక్రమ తవ్వకాలపై సమగ్ర దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు  డిమాండ్ చేశారు.





# ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి: యుటిఎఫ్ డిమాండ్

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : విద్యా హక్కు చట్టం సెక్షన్ 23(1) సవరణ నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలల్లో సంవత్సరాలు గా సేవలందిస్తున్న ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కొవ్వూరు తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం యు టి ఎఫ్ నాయకులు నిరసన తెలియజేసి ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ కి వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఇప్పటికే విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులపై మళ్లీ టెట్ రాయాలని నిబంధనలు విధించడం తగదని, వారిపై ఉన్న అనవసరమైన మానసిక ఒత్తిడిని తొలగించేలా ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరింది.

అలాగే, స్పెషల్ టెట్ పరీక్షలో పాస్ మార్కులను 40 శాతానికి తగ్గించాలని, ఉపాధ్యాయులు బోధించే సబ్జెక్టుల వారీగానే పరీక్ష విధానాన్ని రూపొందించి సిలబస్‌లో తగిన మార్పులు చేయాలని విజ్ఞప్తి చేసింది. టెట్ పరీక్షలను ఆన్‌లైన్ బదులుగా ఆఫ్‌లైన్ విధానంలోనే నిర్వహించాలని యుటిఎఫ్ నాయకులు స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల ఈ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో




జిల్లా కార్యదర్శులు డి . మానోజ్ కుమార్, పి . శ్రీనివాసమూర్తి, కె . శ్రీనివాసన్ గార్లతో పాటు మండల ప్రధాన కార్యదర్శులు, ఈటీఎఫ్ కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం ధ్యేయం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్ళపూడి మండలం తాళ్లపూడి గ్రామంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత రెండు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్యేక కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గంలో మంజూరైన నిధులు, చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రజలకు వివరించారు. ప్రభుత్వ సంక్షేమ  పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి పారదర్శకంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పర్యటనలో భాగంగా స్థానిక ప్రజల నుంచి పలు వినతులు, సమస్యలను స్వీకరించిన ఎమ్మెల్యే, వాటి తక్షణ పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపిరాజమండ్రి పార్లమెంటు అధికార ప్రతినిధి  నామన పరమేష్ మండల టిడిపి అధ్యక్షులు సిద్దా దుర్గాప్రసాద్ కూచిపూడి గణపతి కూటమి నాయకులు పాల్గొన్నారు



# ఎమ్మెల్సీ తోట త్రిమూర్తుల అరెస్ట్ అప్రజాస్వామ్యకం తోట రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు :  దశాబ్దాలుగా రోడ్డు పక్కన నివసిస్తున్న పేద ప్రజలను దౌర్జన్యంగా ఖాళీ చేయిస్తుండగా వారి పక్షాన నిలబడి అడ్డుకున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులను  అరెస్ట్ చేయడం సరైనది కాదని రాష్ట్ర కాపు జేఏసీ సభ్యుడు తోట రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కొవ్వూరు ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండపేటలో చోటుచేసుకున్న ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. పోలీసులు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధిని ఈడ్చుకెళ్లడం దారుణమని, రాజకీయ నాయకుల కనుసన్నల్లో కాకుండా ప్రజా సేవకు మాత్రమే పోలీసులు అంకితం కావాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకులపై కక్షసాధింపు చర్యలు జరుగుతున్నాయని, గడచిన కాలంలో ముద్రగడ పద్మనాభం విషయంలో అనుసరించిన విధానాలనే ఇప్పుడు మళ్లీ పునరావృతం చేస్తున్నారని విమర్శించారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇలాంటి అణచివేత ధోరణిని ప్రదర్శిస్తే భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కాపు జేఏసీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చౌటుపల్లి వీరన్న మాట్లాడుతూ, అధికార దుర్వినియోగంతో ప్రభుత్వ యంత్రాంగం విచక్షణ కోల్పోతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ పాలనలో అధికారులు చట్ట పరిధిలో, ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో చాగల్లు, తాళ్లపూడి మండల కాపు సంఘం అధ్యక్షులు ఇంటి వీర్రాజు, నామా ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.




# వినాయక చవితి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి సీఐ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి వినాయక చవితి వేడుకలను శాంతియుత వాతావరణంలో, భక్తిభావంతో మాత్రమే నిర్వహించుకోవాలని కొవ్వూరు రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సి.ఐ) విజయబాబు సూచించారు. ఈ మేరకు తాళ్లపూడిలో నిర్వహించిన సమావేశంలో తాళ్లపూడి మండలం వివిధ గ్రామాల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పండుగ పేరుతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించేలా పెద్ద శబ్దాలు చేసే డీజేల  వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేశారు. ఉత్సవ నిర్వాహకులు గణేష్ మండపాల ఏర్పాటులో స్థానిక పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని, నిమజ్జనోత్సవాల సమయంలో తగిన భద్రతా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సమావేశంలో సి.ఐ విజయబాబుతో పాటు ఎస్సై టి. రామకృష్ణ, ఇతర పోలీసు సిబ్బంది మరియు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



# వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను రక్షించాలి-జిల్లా కలెక్టర్ కె.హరిత

**నీలగిరి వార్త**

భావితరాలకు సమతుల్య వాతావరణం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను రక్షించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ఆవరణలో వనమహోత్సవం 2026 కార్యక్రమంలో భాగంగా ఎస్.పి. నితిక పంత్, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యువరాజ్ మర్మాట్, జిల్లా అటవీ అధికారి బాలమణి లతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యాన్ని కాపాడవచ్చని, భవిష్యత్తు తరాల వారికి సహజమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు. జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి అంబాజీ, అటవీ శాఖ అధికారులు, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అంగన్వాడీ కార్యకర్తల జ్ఞాన జ్యోతి శిక్షణ ముగింపు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి  అంగన్వాడీ కేంద్రాల బలోపేతమే లక్ష్యంగా గత ఆరు రోజులుగా నిర్వహించిన 'జ్ఞాన జ్యోతి' శిక్షణ కార్యక్రమం మంగళవారంతో  ముగిసింది. స్థానిక శిక్షణా కేంద్రంలో ఐ.సి.డి.ఎస్  సిడిపిఓ నాగలక్ష్మి  ఆధ్వర్యంలో జరిగిన ఈ ముగింపు వేడుక వివరాలను వెల్లడించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వేగేశ్వరాపురం ప్రాంతానికి చెందిన జె. బాబురావు, యు. రామకృష్ణ, డి. రాములు డి.ఆర్.పి.లుగా  వ్యవహరించి అంగన్వాడీ కార్యకర్తలకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేయడం ఎలా, చిన్నారులలో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, మరియు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంపొందించడం వంటి ముఖ్యాంశాలపై సమగ్రంగా శిక్షణనిచ్చారు. సూపర్ వైజర్లు కే.వీ. పద్మిని మరియు ఎం. భానుమతి ల పర్యవేక్షణలో ఈ శిక్షణా కార్యక్రమం క్రమశిక్షణతో సాగింది. ఆరు రోజుల పాటు నేర్చుకున్న విధులను కార్యకర్తలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, గ్రామీణ ప్రాంతాల్లోని గర్భిణులు, బాలింతలు మరియు చిన్న పిల్లలకు మెరుగైన సేవలు అందించాలని సి.డి.పి.ఓ నాగలక్ష్మి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ రాఘవేంద్ర స్వామి ని దర్శించుకున్న మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్

**మంత్రాలయం ఆగస్టు 25 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి.జయ నాగేశ్వర రెడ్డి విచ్చేశారు. వీరికి కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిసె కిష్టమ్మ, మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి, శ్రీ మఠం అధికారులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మాంచాలమ్మను దర్శించుకుని, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు మంత్రులకు శేష వస్త్రం కప్పి, ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**-సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపల్ ఊటూరి శ్రీనాథ్**

**-రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు**

**నీలగిరి వార్త**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి, ప్రిన్సిపల్ ఊటూరి శ్రీనాథ్ కోరారు. మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల (బాలురు) విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. 200 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ బహుమతి  పదవ తరగతి చదువుతున్న నవదీప్ కైవసం చేసుకున్నారు. బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి పోటీలకు 8వ తరగతి చదువుతున్న వివేక్ ఎంపికయ్యారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారి, ప్రిన్సిపల్ ఊటూరి శ్రీనాథ్ మంగళవారం అభినందించారు. విద్యార్థుల ఎంపిక కావడం పట్ల ఫిజికల్ డైరెక్టర్ రమేష్, పీఈటి పుష్పలతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, పాఠశాల/ కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జితేందర్‌కు ఇస్రో అవార్డు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హైదరాబాద్‌లోని జి.పి. బిర్లా ఆర్కియాలజీ, ఆస్ట్రానామికల్, సైంటిఫిక్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా ఈనెల 23న నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్‌లో ఆర్ట్స్ కళాశాల భౌతిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు డాక్టర్ జితేందర్ మూడవ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మంగళవారం డాక్టర్ జితేందర్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి పోటీలో బహుమతి సాధించడం కళాశాలకు గర్వకారణమని, అధ్యాపకుల ప్రతిభ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# మండల్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

దేశంలో 80 కోట్లకు పైగా ఉన్న వెనుకబడిన తరగతుల అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం మండల్ కమిషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు అన్నారు. బీపీ మండల్ 109వ జయంతి సందర్భంగా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం బీపీ మండల్ 40 సిఫారసులతో 1980లో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, అయితే కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా విద్యా, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు మినహా మిగిలిన సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. నాలుగు దశాబ్దాల క్రితమే మండల్ కమిషన్ కుల ఆధారిత జనగణనను సిఫారసు చేసినప్పటికీ ప్రభుత్వాలు దానిని అమలు చేయకపోవడం వల్ల బలహీనవర్గాలకు అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగాల్లో ఓబీసీలకు కల్పించిన 27 శాతం రిజర్వేషన్లను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా అధికారుల అనుమతి అనంతరం కాకతీయ విశ్వవిద్యాలయం క్రాస్‌రోడ్‌లో బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని డాక్టర్ శేషు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ పుల్లా రమేష్, డాక్టర్ మంథని శంకర్, డాక్టర్ సదానందం, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ హరికుమార్, డాక్టర్ రంజిత్, డాక్టర్ నవీన్, డాక్టర్ ఓ. నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేట నూతన బస్‌స్టాండ్‌కు భూమి మార్పిడి ప్రక్రియ వేగవంతం చేయాలి.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణానికి అవసరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.
కాజీపేట సిగ్నల్ జంక్షన్ వద్ద దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో సమాన భూ విలువ ప్రాతిపదికన మార్పిడి చేసేందుకు రైల్వే ప్రతిపాదించిన విషయాన్ని మంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. ఈ మేరకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించి, రైల్వేతో ప్రతిపాదిత భూముల మార్పిడికి వినియోగించేలా చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ప్రభుత్వ భూమి లభ్యత, అనుకూలతను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మంత్రిని విజ్ఞప్తి చేశారు. కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం రైల్వే, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయంతో భూమి మార్పిడి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్మాణ పనులకు మార్గం సుగమం చేయాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కాజీపేట నూతన బస్‌స్టాండ్ నిర్మాణ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఎంపీ డా. కడియం కావ్య కోరారు.



# అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు చేసిన దామెర పోలీసులు.

**సుమారు 1 కోటి 25లక్షల విలువగల 251 కిలోల గంజాయి, ఒక ద్విచక్ర వాహనం, 9వేల రూపాయల నగదు, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా, వారి బంగారు భవిష్యత్తును కాపాడటంతో పాటు, గంజాయి ఇతర మత్తు పదార్థాలను విక్రయాలకు పాల్పడే వారిని నియంత్రించి గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్ ఆధ్వర్యంలో దామెర పోలీసులు అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుత్ను నిందితుడుని అదుపులోకి తీసుకోని విచారణ చేయగా గంజాయి కొనుగోలు, విక్రయాలకు సంబంధించి కీలక వివరాలను వెలుగులోకి వచ్చాయి. ముదిగొండ నాగేశ్వర్ రావు, వయస్సు 55, పులుకుర్తి గ్రామం, దామెర మండలం, హన్మకొండ జిల్లా. ఇతను సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో నిందితుడు తనకు వున్న నెట్‌వర్క్ ద్వారా ఒడిషా రాష్ట్రానికి చెందిన రమేష్ సుధాకర్ వద్ద తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సంబంధించిన నిందితులు ఉర్ఫు, రాందాస్ శేషరావు బీరదార్, అక్రం, షారుఖ్ ఖాన్, షేక్ అక్బర్, సునావత్ రాజుల ద్వారా ఎక్కువ ధరకు విక్రయించినట్లుగా ప్రాథమిక విచారణలో వెల్లడైంది. పోలీసులు పట్టుబడిన నిందితుడు ఇచ్చిన సమాచారం పోలీసులు అతని ఇంటి నుండి సుమారు భారీ మొత్తంలో సుమారు 1కోటి 25లక్షల రూపాయల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకోబడింది. దీనికి సంబంధించి పోలీసులు దర్యాప్తు చేపట్టడంతో పాటు పోలీసులకు పట్టుబడిన నిందితుడు నాగేశ్వర్ రావు నుండి గంజాయి కొనుగోలు చేసిన మిగితా రాష్ట్రాలకు చెందిన నిందితులను పట్టుకోనేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయడం జరిగింది. మత్తు పదార్థాల అక్రమ రవాణాతో పాటు వినియోగంపై తెలంగాణ పోలీస్ విభాగం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోంది. ముఖ్యంగా యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడుకోవడంతో పాటు, విక్రయదారులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాము. మత్తు పదార్థాల కట్టడికై ప్రజలు సైతం వంతు సహకారం అందించాలని ప్రధానంగా ఎవరైన గంజాయి విక్రయాలకు పాల్పడిన, వినియోగించిన స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం.




గంజాయి స్మగ్లర్‌ను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పరకాల ఏసిపి సతీష్ బాబు, శాయంపేట సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఆత్మకూర్ ఇన్స్‌స్పెక్టర్ సంతోష్, దామెర ఎస్.ఐ వీరభద్రరావు, శాయంపేట ఎస్.ఐ పరమేశ్వర్, పరకాల ఎస్.ఐ రఘుపతితో పాటు ఏఏఓ సల్మాన్ పాషా, దామెర, శాయంపేట కానిస్టేబుళ్ళను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

# నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టుల పేరుతో హాస్టల్ యజమానులను మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్

**రూ.36.99 లక్షల మోసాలు వెలుగులోకి - 23 కేసులు, 6 సైబర్ ఫిర్యాదుల్లో నిందితుడి ప్రమేయం గుర్తింపు - రూ.13.09 లక్షలు హోల్డ్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టులు, ఆహార సరఫరా అవకాశాల పేరుతో హాస్టల్ యజమానులను మోసం చేస్తున్న అంతర్‌జిల్లా సైబర్ మోసగాడిని హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ప్రముఖ ఐటీ కంపెనీ ప్రతినిధిగా పరిచయం చేసుకుని, కంపెనీ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసే క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని అరెస్ట్ చేయగా, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన పలు మోసపూరిత కేసుల్లో అతని ప్రమేయం బయటపడింది. నిందితుడి నేర విధానంనిందితుడు హాస్టల్ బోర్డులపై ఉన్న మొబైల్ నంబర్లను సేకరించి, వివిధ నంబర్ల ద్వారా హాస్టల్ యజమానులను సంప్రదించేవాడు. తాను ప్రముఖ కంపెనీ ఉద్యోగినని లేదా ప్రతినిధినని పరిచయం చేసుకుని, ఆ కంపెనీ ఉద్యోగులకు ఆహారం సరఫరా చేసేందుకు క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇప్పిస్తానని నమ్మించేవాడు. అనంతరం అగ్రిమెంట్ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఫీజులు, క్యాటరింగ్ సామగ్రి కొనుగోలు, ఇతర ఖర్చుల పేరుతో బాధితుల నుంచి డబ్బులు బ్యాంకు ఖాతాలు లేదా క్యూఆర్ ఖాతాలకు బదిలీ చేయించుకునేవాడు. డబ్బులు అందుకున్న తర్వాత మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం లేదా నంబర్ మార్చడం ద్వారా బాధితులకు అందుబాటులో లేకుండా పోయేవాడు. కొన్ని సందర్భాల్లో ఇతరుల ఖాతాలను ఉపయోగించి, అవి కంపెనీ సిబ్బందికి సంబంధించిన ఖాతాలని తప్పుడు సమాచారం ఇచ్చి డబ్బులు బదిలీ చేయించుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. వసూలు చేసిన డబ్బులో కొంత మొత్తాన్ని వ్యక్తిగత అవసరాలకు వినియోగించడంతో పాటు, కొంత మొత్తాన్ని ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫామ్‌లో కోల్పోయినట్లు పోలీసులు గుర్తించారు. పలు జిల్లాల్లో కేసులు వరంగల్ కమిషనరేట్ పరిధిలో 10 కేసుల్లో నిందితుడి ప్రమేయం గుర్తించబడింది. అదేవిధంగా ఖమ్మం, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్ జిల్లాల్లో మరో 7 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటివరకు నమోదైన కేసుల్లో మొత్తం రూ.33,33,950/- నష్టం జరిగినట్లు గుర్తించగా, రూ.12,40,657/- మొత్తాన్ని హోల్డ్ చేశారు. అదనంగా జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదు కాకుండా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో నమోదైన మరో 6 ఫిర్యాదుల్లో రూ.3,65,050/- నష్టం జరిగినట్లు గుర్తించారు. వాటిలో రూ.68,430/- హోల్డ్ చేయబడింది. అన్ని కేసులు, సైబర్ ఫిర్యాదులను కలిపి ఇప్పటివరకు మొత్తం రూ.36,99,000/- నష్టం జరిగినట్లు గుర్తించగా, రూ.13,09,087/- మొత్తాన్ని హోల్డ్ చేయడంలో పోలీసులు సఫలమయ్యారు. నిందితుడి వివరాలుమహ్మద్ షబ్బీర్ @ కిరణ్ కుమార్ @ శ్రీకాంత్ రెడ్డి @ నర్సింహారెడ్డి, వయస్సు 44 సంవత్సరాలు, సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మల్లక్‌పల్లి గ్రామానికి చెందిన ఇతను ప్రస్తుతం హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ రామ్‌రెడ్డి నగర్‌లో నివసిస్తున్నాడు. స్వాధీనం చేసుకున్న వస్తువులు నిందితుడి వద్ద నుంచి 3 మొబైల్ ఫోన్లు, 3 సిమ్ కార్డులు, 2 బ్యాంకు పాస్‌బుక్స్, 1 చెక్‌బుక్, 2 ఏటీఎం కార్డులు, 1 డైరీ తదితర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు బృందంకేసును హన్మకొండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా దర్యాప్తు చేశారు. దర్యాప్తులో వి. కిరణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్-1229; ఖ. రమణకర్, హెడ్ కానిస్టేబుల్-1413; ఐ. రవి, పీసీ-701; ఐ. కారుణ్య, హోంగార్డు-3272; షేక్ సల్మాన్ పాషా తదితరులు కీలకంగా పనిచేశారు. ప్రజలకు పోలీసుల సూచనలు క్యాటరింగ్ కాంట్రాక్టులు, ఉద్యోగ అవకాశాలు లేదా వ్యాపార అవకాశాల పేరుతో గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. కంపెనీ పేరు చెప్పి ఎవరైనా డబ్బులు అడిగితే, సంబంధిత కంపెనీ అధికారిక ఫోన్ నంబర్లు లేదా అధికారిక వనరుల ద్వారా స్వతంత్రంగా వివరాలను నిర్ధారించుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలి. అగ్రిమెంట్, రిజిస్ట్రేషన్, అడ్వాన్స్, సామగ్రి కొనుగోలు వంటి పేర్లతో తెలియని వ్యక్తులు సూచించిన బ్యాంకు ఖాతాలు లేదా క్యూఆర్‌లకు డబ్బులు బదిలీ చేయకూడదు. ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు వివరాలు వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేసి, సంబంధిత లావాదేవీల వివరాలు, మొబైల్ నంబర్లు, సందేశాలు, చెల్లింపు రసీదులు తదితర ఆధారాలను భద్రపరచుకోవాలి. అలాగే [illegible] ద్వారా ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనరేట్ ప్రజలకు సూచించింది.




# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేదు.

**ప్రతి రోజు చెత్త సేకరణ, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి.**

**జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టంగా చేపట్టాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో ఆకస్మికంగా పర్యటించి చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. మోడల్ డివిజన్ గా ఎంపిక చేసిన 13వ డివిజన్ శ్రీనివాస కాలనీ, నవయుగ కాలనీలో పర్యటించిన కమిషనర్ ఇంటింటి చెత్త సేకరణ, తడి--పొడి, హానికరమైన చెత్తను వేర్వేరుగా సేకరిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక గృహిణులు, ప్రజలతో నేరుగా మాట్లాడి చెత్త సేకరణ ఆటో ప్రతిరోజూ వస్తుందా, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అదే కాలనీలో నిర్మాణ వ్యర్థాలను డ్రైనేజీలో పడవేసిన విషయం కమిషనర్ దృష్టికి రావడంతో, సంబంధిత వ్యక్తులను గుర్తించి నిబంధనల మేరకు జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ వ్యర్థాలను డ్రైనేజీల్లో వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం చిన్న వడ్డేపల్లి చెరువు ప్రాంతంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్, నిమజ్జనానికి ముందే ప్రాంతంలో ఎక్కడైనా చెత్త పేరుకుపోయి ఉంటే వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాత కరవాణి ప్రాంతం మొత్తం పరిశుభ్రంగా, నీట్‌గా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి రంగసాయిపేట డిగ్రీ కళాశాలను సందర్శించిన కమిషనర్, వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ పాల్గొనుచున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, ఇతర అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో సానిటరీ సూపర్‌వైజర్ గోపాల్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రశాంతి, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ధార్మిక కార్యక్రమాలు

## ఈనెల 28న ప్రత్యేక కార్యక్రమాలు

### టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి

**ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 25:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హిందూ ధర్మ ప్రచార కార్యక్రమాలను ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో పలు దేవాలయాలలో ఆగస్టు 4వ తేదీ నుండి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ కర్నాటి రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రుపాలెం కొనిజర్ల భద్రాద్రి కొత్తగూడెం లోని సుజాతనగర్ లలో ప్రవచన కర్తల చేత ధార్మిక కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. నేటి నుండి ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. 26, 27, 28,29 తేదీలలోకల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో మహాభారతం రామాయణంపై నందిపాటి తులసి ఉపన్యాస కార్యక్రమాలతో పాటు భజన కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈనెల 28వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరులో మన గుడి కార్యక్రమాలలో భాగంగా నెట్టెం రాధాకృష్ణ ప్రవచనకర్త నేతృత్వంలో శ్రావణ పౌర్ణమి విశిష్టతపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలోని శాంతినగర్ లో శ్రీ కోదండ సీతారాముల రామాలయంలో 28వ తేదీన పౌర్ణమి రోజు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రవచనకర్త తేజశ్రీ నేతృత్వంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటిన.

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని అన్నారు.ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.




# వరంగల్ పోలీస్ కమిషనర్ ను కలిసిన.

### వరంగల్ జిల్లా ప్రతినిధుల బృందం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఔౌణఖ్రూరూ వరంగల్ జిల్లా వరంగల్ డివిజన్ తరఫున మా ప్రతినిధులు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ని అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ ని కలిసి, రూపా రెడ్డి హత్య ఘటనతో పాటు ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలకు ఎదురవుతున్న సమస్యలు, తల్లిదండ్రుల బాధ్యతారాహిత్య వైఖరి, విద్యార్థుల్లో సెల్‌ఫోన్‌ల అధిక వినియోగం, విద్యార్థుల భద్రతకు సంబంధించిన అంశాలు పాఠశాలలు ఎదుర్కొంటున్న ఇతర పలు సమస్యలను పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మా సమస్యలను ఎంతో ఓపికగా విని, విలువైన సమయాన్ని కేటాయించిన పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత కి అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ కి ఔౌణఖ్రూరూ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతినిధులు వివరించిన వివరాలను ప్రైవేట్ పాఠశాలల సమస్యల పై కరస్పాండెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వారి సమస్యలను మరింత వివరంగా చర్చిస్తామని పోలీస్ కమిషనర్ తెలియజేశారు. ఈ సమావేశం ద్వారా పాఠశాలల సమస్యలకు సానుకూల పరిష్కారం లభిస్తుందని, పోలీస్ శాఖ నుంచి అవసరమైన సహకారం మద్దతు అందుతుందని ఆశిస్తున్నామనుంచి చేస్తున్నామని పాఠశాలల భద్రత, విద్యార్థుల సంక్షేమం ప్రైవేట్ పాఠశాలల ప్రయోజనాల కోసం అన్ని కరస్పాండెంట్




మిత్రులు ఇదే విధంగా తమ సహకారాన్ని, ఐక్యతను కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తోంది.ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వరంగల్ డివిజన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఏ. శ్యామ్ జిల్లా కార్యదర్శి. జ్ఞానేశ్వర్ సింగ్, ముఖ్య సలహాదారు డు కోడం శ్రీధర్, గౌరవ అధ్యక్షులు బిల్లా రవి, వరంగల్ డివిజన్ అధ్యక్షులు దాసి సతీష్ మూర్తి, అకాడమిక్ అడ్వైజర్ రిషి రాజు, ఆర్గనైజర్ వడిచర్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలి.






## రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, నాటిన ప్రతి మొక్కను రక్షించాలాని, ఇందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు.ప్రతి ఇంటా మొక్కలు నాటి పెంచడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆమె అన్నారు.వరంగల్ నగరంలోని రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జిల్లా ఫారెస్ట్ అధికారి నిఖిత,గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ పాల్గొని మొక్కలు నాటారు అనంతరం కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించి, వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం కారణంగా వన మహోత్సవ కార్యక్రమం కొంత ఆలస్యమైందన్నారు. ఒక్క రోజులోనే 10 శాతం మొక్కలు నాటేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు తెలిపారు.ప్రతి ఇంటిలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. సకాలంలో వర్షాలు కురవకపోవడానికి సరైన వృక్ష సంపద లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని మంత్రి పేర్కొన్నారు.వృక్షాలు మానవ మనుగడకు ఎంతో దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు చెట్లు అత్యంత అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి సంరక్షించాలనే కృతనిశ్చయంతో ముందుకు సాగాలని సూచించారు. పుట్టినరోజులు, వివాహాలు, ఇతర శుభకార్యాల సందర్భంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని మంత్రి కోరారు.మొక్కలను నాటడం తో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు.చెట్లను నరకకుండా కాపాడాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించు కున్నామని, ఇప్పటివరకు సుమారు 13 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.వృక్ష సంపదతోనే పర్యావరణ సమతుల్యతభద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీసీఎఫ్ భీమా నాయక్ మాట్లాడుతూ వృక్ష సంపద సమృద్ధిగా ఉంటే వాతావరణ మార్పుల ప్రభావం తగ్గి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని వృక్షాలుగా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకోవాలని సూచించారు.వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో సుమ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, తహసీల్దార్ ఇక్బాల్, వివిధ శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సాధారణమైన విషయం.

### కేయూ రిజిస్ట్రార్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమైన విషయమని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం అన్నారు. సుబేదారిలోని పీజీ కళాశాల గ్రంథాలయంలో బుక్ కీపర్‌గా పనిచేస్తున్న ఈ. పాణి పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగ జీవితంలో బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించిన పాణి సేవలను ఆయన అభినందించారు. పదవీ విరమణ అనంతరం పాణి ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, బోధనేతర ఉద్యోగ సంఘం నాయకులు, రాజు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పాణిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.



# మంథని విద్యార్థి యువత 2వేలవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### -మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి

**నీలగిరి వార్త:**

మంత్రపురి యశస్సు పతాకంగా మంథని విద్యార్థి యువత సంస్థ 2వేలవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి కోరారు. మంగళవారం మంథనిలోని మంథని విద్యార్థి యువత కార్యాలయంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఆంకరి కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రతినిధులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ రీజినల్ విశ్రాంత అధికారి తనుగుల విజయ్ కుమార్ చేతుల మీదుగా “మంథని విద్యార్థి యువత – 2000 ప్రోగ్రాం” పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొండేల మారుతి మాట్లాడుతూ, మంథని ప్రాంత ఘనతను చాటేలా రానున్న నెలలో ‘మంత్రపురి యశస్సు – విపంచిక’ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మంథని ప్రాంత ముద్దుబిడ్డలతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ స్థిరపడిన సేవాతత్పరుల సమాహారంగా, సందేశాత్మక విశిష్టతతో ఈ వేడుకను రూపకల్పన చేస్తున్నామన్నారు. అతిరథ మహారథుల వేదికగా జరగనున్న ఈ వేడుకలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తొలుత జ్యోతి ప్రజ్వలన అనంతరం జరిగిన సభలో బీజేపీ నాయకులు బోగోజు శ్రీనివాస్, నారమల్ల కృష్ణ, వైశ్య సంఘం నాయకులు కొమురవెల్లి సత్యనారాయణ, కొత్త శ్రీనివాస్, వొల్లాల అశోక్, కాంగ్రెస్ నాయకులు వేల్పుల సత్యం తదితరులు ప్రసంగించారు. ఎం.వి.వై 2000 – మంత్రపురి యశస్సు కార్యక్రమ వివరాలకు కొండేల మారుతి – 93475 90795 నంబర్ లో సంప్రదించాలన్నారు.

# కామారెడ్డి నియోజకవర్గంలో పలువురు పీఏసీఎస్ చైర్మన్ల నియామకం

### నూతన చైర్మన్లు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్)కు నూతన చైర్మన్ల నియామకం జరిగింది.బిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, అంతంపల్లి పీఏసీఎస్ చైర్మన్‌గా చిట్టేడి సుధాకర్‌రెడ్డి, దోమకొండ పీఏసీఎస్ చైర్మన్‌గా అనంతరెడ్డి,మాచారెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ నియమితులయ్యారు. నూతనంగా నియమితులైన పీఏసీఎస్ చైర్మన్లు మంగళవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార సంఘాల బలోపేతం, రైతులకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు, రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర సేవలు పారదర్శకంగా అందేలా కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు.పీఏసీఎస్‌లు కేవలం రుణాలు అందించే సంస్థలుగా కాకుండా రైతుల ఆర్థికాభివృద్ధికి, వ్యవసాయ రంగం బలోపేతానికి కీలకమైన కేంద్రాలుగా పనిచేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు.అలాగే సహకార సంఘాల కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని సూచించారు. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వ సహకారం అందేలా నూతన చైర్మన్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.అనంతరం నూతనంగా నియమితులైన పీఏసీఎస్ చైర్మన్లను మహమ్మద్ అలీ షబ్బీర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని నూతన చైర్మన్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాత రాజు,ఆశ











పోయిన శ్రీనివాస్, నాగన్న గారి నరేందర్ రెడ్డి, బల్యాల సుదర్శన్, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి , తిరుమల్ గౌడ్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్, సుతారి రమేష్, గణేష్ నాయక్, శ్యామ్ రెడ్డి, బాగా రెడ్డి, సర్పంచులు, ఐరన్ నరసయ్య, సంతోష్ రెడ్డి, మధు, సలీం, సంజీవరెడ్డి మన, పాముల లింబాద్రి,దయాకర్ రెడ్డి, దుంపల మోహన్ రెడ్డి, బన్సీలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సహకార సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేయాలని

**రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి.

రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీట్ పరీక్ష నిర్వహణ, పర్యాటక రంగ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి పర్యాటకులకు సులభమైన ప్రయాణాలు, వసతి, స్మార్ట్ పాస్‌లు ఇతర సౌకర్యాలు కల్పించి 27 గుర్తించిన ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు, జీవనోపాధి కల్పించేందుకు స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, హస్తకళలు, వారసత్వ సంపదను సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేస్తూ బ్రాండ్ తెలంగాణను బలోపేతం చేయాలని తెలిపారు. పర్యావరణహిత పర్యాటకం లక్ష్యంగా ప్రత్యేక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఇందులో పర్యాటక ప్రాంతాల వర్గీకరణ చేసి ఆధ్యాత్మిక, వారసత్వ, పరిసరాల/ఇకో, హస్తకళల పర్యాటకంగా గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నీట్ పి.జి.-2026 పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షకు సంబంధించి 14 జిల్లాలలో 56 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా మొత్తం 17 వేల 627 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని, పరీక్షను పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు బహుళస్థాయి పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి 12 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్, సుమారు 3 వేల మంది ఎన్.బి.ఈ.ఎం.ఎస్. అప్రైజర్లు, సోషల్ మీడియా మానిటరింగ్, 600 మంది ఫ్లయింగ్ స్క్వాడ్లు, 16 ప్రాంతీయ కమాండ్ సెంటర్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రశ్నపత్రాల భద్రతకు ఆర్.ఎస్.ఎ. ఎన్‌క్రిప్షన్ విధానాన్ని వినియోగిస్తున్నామని, పరీక్షకు 60 నిమిషాల ముందు వి.పి.ఎన్. ద్వారా ప్రశ్నపత్రాన్ని అప్‌లోడ్ చేసి, పరీక్షకు 30 నిమిషాల ముందు పాస్‌వర్డ్ విడుదల చేయడంతో పాటు, అభ్యర్థి లాగిన్ అయిన తర్వాత మాత్రమే ప్రశ్నపత్రాన్ని డీక్రిప్ట్ చేసే విధానం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పరిశీలన చర్యలు చేపట్టి ఎ.ఐ. గ్లాసెస్, బ్లూటూత్ ఇయర్‌పీస్‌లు, స్పై కెమెరాలు, ఇతర డిజిటల్ పరికరాలను అనుమతించరాదని, అవసరమైన చోట స్థానిక పోలీసుల సహకారంతో ప్రవేశ నియంత్రణ చేపట్టాలని, పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న వానాకాలం/ఖరీఫ్ సీజన్‌లో లోటు వర్షపాతం దృష్ట్యా సాగు విస్తీర్ణం, నీటి లభ్యత, రిజర్వాయర్ల నీటిమట్టాలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షిస్తూ మండలాల వారీగా వ్యవసాయ పరిస్థితులను అంచనా వేయాలని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా సూచనలు ఇస్తూ, ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని తెలిపారు. నీటి లభ్యత, నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంటల వైవిధ్యీకరణను చేపట్టేలా వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. పప్పుధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, జొన్న, వేరుశెనగ, కందులు, పెసలు, మినుములు, సోయాబీన్, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర ప్రత్యామ్నాయ పంటలను ప్రాంతానుకూలంగా ప్రోత్సహించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పర్యాటక రంగ అభివృద్ధి, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వ్యవసాయ శాఖ అధికారి కవిత,సి పి ఓవెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సరండి గ్రామపంచాయతీలో వీబీ-జీ రామ్ జీ పనుల పరిశీలన

**మొక్కలు నాటే పనుల పురోగతిపై ఆరా తీసిన పంచాయతీ కార్యదర్శి జాడి సోనం**

నీలగిరి వార్త

వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ పరిధిలో చేపడుతున్న వీబీ-జీ రామ్ జీ పనులలో భాగంగా మొక్కలు నాటే పనులను పంచాయతీ కార్యదర్శి జాడి సోనం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో నిమగ్నమైన కూలీలతో మాట్లాడి, పనుల పురోగతిపై ఆరా తీశారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలని ఆమె సూచించారు. గ్రామాభివృద్ధితో పాటు పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మొక్కలు నాటే పనులను నాణ్యతతో, ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సంబంధిత కూలీలకు సూచించారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని పంచాయతీ కార్యదర్శి జాడి సోనం పిలుపునిచ్చారు.





# మాదారం గ్రామం లో ఉచిత వై ద్య శిబిరం ఏర్పాటు







**జనరేషన్ ఫర్ క్రైస్ట్ చర్చ్ పాస్టర్ రాజు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్**

**ప్రజలందరూ హెల్త్ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలి**

**గ్రామ సర్పంచ్. ఎం లావణ్య ప్రభు**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

మండల పరిధిలోని మాదారం గ్రామంలో పాస్టర్ రాజు ఆధ్వర్యంలో మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ జనరల్ హాస్పిటల్ ఉచిత మెగా మెడికల్ క్యాంపును గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని తమ అనారోగ్య పరిస్థితులను డాక్టర్లచే చూపించుకోవాలని పాస్టర్ రాజు తెలిపారు. జనరేషన్ ఫర్ క్రైస్ట్ చర్చి దగ్గర నిర్వహించిన హెల్త్ క్యాంపును సుమారు 100 నుంచి 150 మంది గ్రామ ప్రజలు చూయించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహావీర్ ఆస్పటల్ వైద్య బృందం మెడికల్ క్యాంపు నిర్వహించి గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లావణ్య ప్రభు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఈ హెల్త్ క్యాంపు ను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు అవసరమైన వైద్య సలహాలు మందులు తీసుకొని ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు మహావీర్ హెల్త్ క్యాంపులో గ్రామ ప్రజలకు గర్భిణీ స్త్రీలకు గైనకాలజిస్ట్ ఆర్థోపెటిక్ ఈఎన్టి చర్మవ్యాధులకు కార్డియాలజీ జనరల్ సర్జన్ రేడియాలజీ పలు అనారోగ్య పరిస్థితులకు మహావీర్ హాస్పటల్లో ట్రీట్మెంట్ చేయడం జరుగుతుందని అదేవిధంగా మహావీర్ ఆస్పటల్ ఉచిత నార్మల్ డెలివరీ సిజరిన్ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఆరోగ్యశ్రీ సేవలు క్యాన్సర్ గడ్డలకు చికిత్స యూరాలజీ కిడ్నీ రౌతుల ఆపరేషన్ 24 గంటలు సేవలో ఉండి వెంటనే ఐసీయూ సదుపాయం పాముకాటు తేలుకాటు విషం తాగినవారికి ప్రత్యేకంగా వైద్యం అందించడం ప్రతిరోజు గుండె స్కానింగ్ సదుపాయం కూడా మహావీర్ హాస్పటల్లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రామ ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయించి తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన మా గ్రామ పాస్టర్ రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు అని గ్రామ సర్పంచ్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్. రాములమ్మ అనంతయ్య, మాజీ సర్పంచ్ అంజయ్య, వెంకట్ మహావీర్ సూపర్వైజర్ రమేష్ డాక్టర్ శ్రీకాంత్ ఆర్తో డాక్టర్ వినయ్, జాహ్నవి నాగ సాయి శరత్, మహావీర్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాల పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహార పంపిణీ ప్రారంభం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న గుడిసె గట్టయ్య యాదవ్**

నీలగిరి వార్త :

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు హరే రామ ఫౌండేషన్ సహకారంతో మంథని మండలం కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యనిభ్యసించే విద్యార్థులకు ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి, అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉదయాన్నే ఆరోగ్యకరమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారి శారీరక, మానసిక ఎదుగుదల బాగుంటుందని, చదువుపై మరింత శ్రద్ధ పెట్టగలుగుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి ప్రసాద్, స్థానిక వార్డు మెంబర్ కీర్తన గారు పాల్గొని విద్యార్థులకు అల్పాహారాన్ని స్వయంగా వడ్డించారు. పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు, పోషకాహారం అందించేందుకు కృషి చేస్తున్న ప్రజాప్రతినిధులకు,హెచ్.ఎం హరి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, వెంకటేశ్వర్లు, సావిత్రి, మమత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# "ప్రజల భూములను 22-ఏలో నిషేధిస్తే.. ప్రజలు నిన్ను నిషేధిస్తారు!"

**అకారణంగా 22- నిషేధిత జాబితాలో చేర్చిన కుత్బుల్లాపూర్ భూములను వెంటనే తొలగించాలి.**

**సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.. తప్పు చేసిన వారిని శిక్షించాలి**

**తన్నీరు హరీష్ రావు...**

**22- బాధితులకు అండగా ఉంటాం**

**ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

కుత్బుల్లాపూర్ నీలగిరి వార్త ప్రతినిధి టి రమేష్ :





కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని భూములను అకారణంగా 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, అర్హులైన భూ యజమానుల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించాలని మాజీ మంత్రి బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు డిమాండ్ చేశారు.మంగళవారం షాపూర్‌నగర్‌లోని ఎం.జే. గార్డెన్స్‌లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 22-ఏ బాధితుల సమస్యలపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి హరీష్ రావు , ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు , గోరేటి వెంకన్న , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ "తెలంగాణలో 22-ఏ సమస్య కేవలం రిజిస్ట్రేషన్ సమస్య కాదు.. వేలాది మంది భూ యజమానుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య" అని అన్నారు. ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన డబ్బుతో భూములు కొనుగోలు చేసి, చట్టబద్ధమైన పత్రాలు, పట్టాలు కలిగి ఉండి, పన్నులు చెల్లిస్తున్న ప్రజల భూములను ఒక్కసారిగా 22- జాబితాలో చేర్చడం వల్ల వారు తమ భూములను అమ్ముకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక, బ్యాంకు రుణాలు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."22-ఏ అంటే కేవలం ఒక నంబర్ కాదు.. ఒక కుటుంబం భవిష్యత్తుపై పడే తాళం!"ఒక కుటుంబం తన భూమిని అమ్మి పిల్లల చదువుకు ఖర్చు చేయవచ్చు, కూతురి వివాహం చేయవచ్చు, వ్యాపారం ప్రారంభించవచ్చు, అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించవచ్చు, ఇల్లు నిర్మించుకోవచ్చని హరీష్ రావు పేర్కొన్నారు."ప్రజల భూములను నిషేధిస్తే.. ప్రజలు నిన్ను నిషేధిస్తారు" అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. 22-ఏ అంశంపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని, తప్పు చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. "భూభారతి సాక్షిగా ఈ అక్రమాలు జరుగుతున్నాయి. 2023 డిసెంబర్ నుంచి 22-ఏ జాబితాలో చేర్చిన, తొలగించిన సర్వే నంబర్లపై పూర్తి వివరాలను ప్రభుత్వం బహిర్గతం చేయాలి" అని ఆయన అన్నారు.తప్పు చేయలేదని ప్రభుత్వం చెబుతున్నట్లయితే, సంబంధిత శాఖ బాధ్యత వహిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. "రేవంత్ రెడ్డి .. మీ తప్పు లేకపోతే వెంటనే పొంగులేటిని బర్తరఫ్ చేయండి" అని హరీష్ రావు సవాల్ చేశారు."మీకు రియల్ ఎస్టేట్ తెలుసు అంటే.. మాకు పోరాటాలు తెలుసు... ప్రజల పక్షాన ఎలా పోరాడాలో మాకు తెలుసు" అని హరీష్ రావు గారు స్పష్టం చేశారు. 22-ఏ బాధితుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. "సెప్టెంబర్ 7వ తేదీలోగా లక్షలాది మందితో అసెంబ్లీని ముట్టడిస్తాం. అసెంబ్లీలో కొట్లాడుతాం.. బయట బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయి. ప్రజలకు కంటికి రెప్పలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది" అని హరీష్ రావు అన్నారు."రేపు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాధ్యులను గుర్తించి శిక్షిస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.ప్రజల భూములపై కన్నేస్తే సహించేది లేదు..ప్రజల హక్కులను హరిస్తే పోరాటం ఆపేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పలు కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా నాయకురాల్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా ఘనంగా అవగాహన ర్యాలీ





**"మరణానంతరం కంటి దానం - మరొకరి జీవితంలో వెలుగులు నింపే మహోన్నత సేవ"**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తేది. 25-08-2026 నుండి 08-09-2026 వరకు కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం ఘనంగా అవగాహన ర్యాలీ.కంటి దానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించి, కంటి చూపు కోల్పోయిన వారికి కార్నియా మార్పిడి ద్వారా చూపును అందించేందుకు ప్రజలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కంటి దాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి తెలిపారు.కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా కామారెడ్డి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి కామారెడ్డి రైల్వే స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎంలు లు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.కంటి దానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకటి మాట్లాడుతూ, కంటి దానం అనేది ఒక వ్యక్తి మరణానంతరం కూడా మరో ఇద్దరి జీవితంలో వెలుగును నింపే గొప్ప మానవతా సేవ అని అన్నారు. చూపు కోల్పోయిన కొంతమంది వ్యక్తులకు కార్నియా మార్పిడి ద్వారా దృష్టిని పునరుద్ధరించే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలు కంటి దానంపై ఉన్న అపోహలను తొలగించుకొని, కంటి దానం గురించి కుటుంబ సభ్యులతో ముందుగానే చర్చించుకోవాలని సూచించారు. కంటి దానం చేయాలనే సంకల్పం కుటుంబ సభ్యులకు తెలియజేయడం ఎంతో ముఖ్యమని, మరణం సంభవించినప్పుడు వెంటనే సంబంధిత కంటి బ్యాంకు లేదా అధీకృత ఆరోగ్య సంస్థకు సమాచారం అందించడం ద్వారా కంటి సేకరణకు సహకరించవచ్చని తెలిపారు.ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన మార్గాల మీదుగా కామారెడ్డి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు కంటి దానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహనా నినాదాలు చేశారు."కంటి దానం చేయండి -- అంధుల జీవితాల్లో వెలుగులు నింపండి""మరణానంతరం కంటి దానం -- మహోన్నత మానవతా సేవ""మీ కళ్లతో మరో ఇద్దరి జీవితాలకు చూపునివ్వండి""కంటి దానం -- జీవితాంతం గుర్తుండే దానం""చూపును పంచండి -- వెలుగును పెంచండి"అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు .అపోహలను తొలగించాలికంటి దానం గురించి సమాజంలో ఉన్న అపోహలు, అనుమానాలను తొలగించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. కంటి దానం అనేది శాస్త్రీయంగా, వైద్యపరమైన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించే ప్రక్రియ అని పేర్కొన్నారు.కంటి దానం చేయాలనే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ అధీకృత కంటి బ్యాంకులు మరియు సంబంధిత వైద్య సంస్థల ద్వారా సరైన సమాచారం తెలుసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యుల సహకారం, సమయానుకూల సమాచారం మరియు వైద్య సిబ్బంది సమన్వయం కంటి సేకరణలో ముఖ్యమైనవని తెలిపారు. ప్రజలకు డీఎంహెచ్ఓ పిలుపుకంటి దాన పక్షోత్సవాలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో శాశ్వతమైన సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చే ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని డాక్టర్ జె. వెంకటి పిలుపునిచ్చారు.ప్రతి కుటుంబం కంటి దానం గురించి తెలుసుకోవాలని, కుటుంబ సభ్యులతో చర్చించి దానంపై తమ అభిప్రాయాన్ని ముందుగానే తెలియజేయాలని కోరారు. ఒక వ్యక్తి మరణానంతరం అతని/ఆమె కళ్ల ద్వారా మరో ఇద్దరు వ్యక్తులకు చూపు లభించే అవకాశం ఉండటం గొప్ప మానవతా విలువకు నిదర్శనమని తెలిపారు.

"మన జీవితం ముగిసినా... మన కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగు కొనసాగవచ్చు. కంటి దానం ద్వారా మరొకరికి చూపు ప్రసాదిద్దాం." అని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు.

ఆరోగ్య శాఖ సిబ్బంది భాగస్వామ్యంకంటి దాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లాలోని వివిధ ఆరోగ్య సంస్థల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి కంటి దానం ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లు మరియు ఇతర ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సిబ్బంది ద్వారా కుటుంబ స్థాయిలో కంటి దానంపై అవగాహన కల్పించాలని సూచించారు.

కంటి దానం గురించి సరైన సమాచారం ప్రతి కుటుంబానికి చేరేలా ఆరోగ్య శాఖ నిరంతరం కృషి చేస్తుందని డీఎంహెచ్ఓ తెలిపారు.ఈ అవగాహన ర్యాలీలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కంటి దాన పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా "కంటి దానం -- చూపు కోసం, మానవత్వం కోసం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.ప్రజలకు ప్రత్యేక సందేశంకంటి దానం గురించి తెలుసుకోండి -- కుటుంబ సభ్యులతో చర్చించండి -- మరణానంతరం కంటి దానానికి ముందుకు రండి.

"మీ కళ్లను దానం చేయండి...మరొకరి జీవితంలో వెలుగులు నింపండి!"ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ గౌడ్ ఆర్ ఎం ఓ, డాక్టర్ స్వప్న, ఆప్తాలమాలజిస్ట్, డాక్టర్ రాజు ఏవో, డాక్టర్ చందన ప్రియా, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ మల్లికార్జున్,రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ రాజన్న, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్, గంగాధర్,లింబాద్రి హరికిషన్, రవీందర్, రంజిత, మహేందర్ రెడ్డి,వేణుగోపాల్, చెలపతి, విఠల్ రావు, శ్రీనివాస్ రెడ్డి ,శ్యామల,రవి, రమణ,గణేష్ తదితరులు అలాగే వర్డ్,సఖి, ఎన్జీవో ప్రతినిధులు మొదలైన వారు పాల్గొన్నారు

# ఏఐటీయూసీ 4వ జిల్లా మహాసభలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**













ఏఐటీయూసీ 4వ జిల్లా మహాసభలు మంగళవారం కామారెడ్డి పట్టణం లోటరీ క్లబ్ లో మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ .బాలరాజు జెండావిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ మాహసభకు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.బాలరాజు అధ్యక్షతన వహించగా ఈ మహాసభలు కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వము అవలంబిస్తున్న కార్మికుల పట్ల విధానాలపై మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు లేక కార్మికుల చట్టాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో తీసుకుందని కార్మికులకు పని గంటలు పని భద్రత కల్పించడం లేదని అదేవిధంగా కార్మికులకు కనీస వేతనాలు ఉండాలని కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉండాలని అదేవిధంగా కార్మికులు మూడు పూటలా తిండి కార్మికునికి కనీస అవసరాలు వేతనం పిల్లల చదువులు ఉన్నత వర్గం పేద వర్గం ఒకేలా ఉండాలని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదని ఆమె అన్నారు. ఇప్పటికైనా కార్మిక రంగాన్ని కేంద్ర ప్రభుత్వము పట్టించుకోవడంలేదని అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుందని ఆమె అన్నారు. కనీస ధరలు నిత్యవసర ధరలు అనేక ధరలు పెరగడం వల్ల నిరుపేద కార్మికులు బతికే పరిస్థితులు లేరని ఆమె అన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని కార్మికులు బతకడానికి కనీస వేతనాలు ఉండాలని మహాసభల్లో అన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఏఐటీయూసీ సంఘం అని కామారెడ్డి చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. అదేవిధంగా నాలుగోవ జిల్లా మహాసభలకు ముఖ్య అతిధులుగా హాజరైనందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలు కేంద్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆమె పిలుపునిచ్చారు అదేవిధంగా కార్మికుల సమస్యలు భవిష్యత్తులో పరిష్కారానికి ముందుంటానని మహాసభల్లో పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ నాలుగో రోజు జిల్లా మహాసభలకు ముఖ్య అతిథులుగా రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. ముందు ముందు కార్మికుల సమస్యల పైన పరిష్కార దిశగా పనిచేస్తానని ఆమె మహాసభల్లో మాట్లాడడం జరిగింది. కేంద్ర ప్రభుత్వము పెంచిన నిత్యవసర దరలను ఇతర ధరలు పెట్రోల్ గ్యాస్ అదేవిధంగా రైతుల సమస్యలను కార్మికుల సమస్యలు పరిష్కారమే వరకు పోరాటాలు నిర్వహించాలని ఆమె మాట్లాడడం జరిగింది. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఏఐటీయూసీ ఎస్. బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అంబానీ ఆదాని అనుకూలంగా కేంద్ర ప్రభుత్వము పనిచేస్తుందని కనీసం మనిషి బతకడానికి కనీస వేతనం లేక కార్మికుడు కార్మికుడుగానే మిగిలిపోతున్నారని ఆయన అన్నారు. జిల్లా సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నల్లధనాన్ని తీసుకురావాలని పెంచిన ధరలు తగ్గించాలని కార్మికుల 44 చట్టాలను నాలుకోడ్లుగా విభజించడాన్ని సరైంది కాదని ఇప్పటికైనా కార్మికుల సమస్యలు పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం మేల్కోకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలను కలుపుకొని దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఏఐటీయూసీ నాలుగవ రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 6 నుండి 8 వరకు కరీంనగర్ పట్టణంలో రాష్ట్ర మహాసభలు సెప్టెంబర్ 6న భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ మహాసభకు ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్ జీత్ కౌర్ హాజరవుతారని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.బాలరాజు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను వీడేనాడాలని లేనియెడల భవిష్యత్తులో కార్మిక వర్గం జరిగే పోరాటాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాల నలుమూలల నుండి మహాసభల్లో పాల్గొనడం జరిగిందని కార్మిక వర్గానికి భవిష్యత్తు పోరాటాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.బాలరాజ్, జిల్లా అధ్యక్షులు ఎస్. బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు దశరథ్, లక్ష్మణ్ జిల్లా నాయకులు ప్రవీణ్ రఫిక్ శ్రీనివాస్ భీమయ్య బాజీ రాజిరెడ్డి దుబాస్ రాములు ఆర్ లక్ష్మణ్ జి రాజు రాజేందర్ సునీత విజయలక్ష్మి అనిత రాజ్యలక్ష్మి లావణ్య. భీమయ్య బాజీ. శ్రీనివాస్ కృష్ణ రాజేందర్ బాల్రాజ్ ఖదీర్ వెంకట్ గౌడ్ శివాజీ దేవరాజు గంగయ్య రాములు ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో మహాసభలో పాల్గొనడం జరిగింది.

## ఘనంగా బిపి మండల్ జయంతి వేడుకలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలో బిసి ఆధ్వర్యంలో సామాజిక న్యాయ యోధుడు బీపీ మండల్ గారి జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీపీ మండల్ వెనుకబడిన వర్గాల సామాజిక, విద్యా, ఉద్యోగ అవకాశాల కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకులు. భారతదేశంలో సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల పరిస్థితులను అధ్యయనం చేసి, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు మండల్ కమిషన్ ఏర్పాటు చేయబడింది. ఆ కమిషన్‌కు బీపీ మండల్ అధ్యక్షత వహించారు.వెనుకబడిన తరగతులకు విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మండల్ కమిషన్ అనేక కీలక సిఫారసులు చేసింది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో దీజలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే సిఫారసు సామాజిక న్యాయ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

బీపీ మండల్ ఆలోచన మనకు ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుంది. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు లభించాలి.అణగారిన, వెనుకబడిన వర్గాలకు విద్య మరియు ఉద్యోగ అవకాశాలు అందినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.విద్యార్థులమైన మనం బీపీ మండల్ చరిత్రను తెలుసుకోవాలి. మన హక్కుల గురించి అవగాహన పెంచుకోవాలి. విద్యను ఆయుధంగా చేసుకుని, సమాజంలో సమానత్వం మరియు సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి.విద్యతో అభివృద్ధి సమాన అవకాశాలతో సామాజిక న్యాయం,ఐక్యతతో బీసీల అభ్యున్నతి అనే లక్ష్యంతో మనమందరం ముందుకు సాగుదాం అన్నారు.సామాజిక న్యాయం కోసం కృషి చేసిన మహనీయుడు బీపీ మండల్ కి ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమం లో బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, సంక్షేమ సంఘం అధ్యక్షులు సాప శివరాములు,ప్రధాన కార్యదర్శి దయాకర్,పూల్ సింగ్,ప్రవీణ్, రమేష్,వీరేశం, రాజేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## యంగ్ ఇండియా పాఠశాలను జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలి

**విద్యా సంస్థలను దూర ప్రాంతాల్లో ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులను కలిగించవద్దు**

**టిఎన్ఎస్ఎఫ్,టిజెఎస్,టి ఎన్వీఎస్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గానికి కేటాయించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మరియు ఏటిసి (అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్స్ ను) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములలో ఏర్పాటు చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు,టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్ యాదవ్,విద్యార్థి జిల్లా అధ్యక్షుడు వినయ్ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బాలు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కుంబాల లక్ష్మణ్ యాదవ్ లు మాట్లాడుతూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మరియు ఏటీసీ విద్య సంస్థలను కామారెడ్డి డిగ్రీ కళాశాల భూములలో ఏర్పాటు చేస్తే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,రవాణా సదుపాయాలు,మౌలిక వసతులు లేని చోట వీటిని ఏర్పాటు చేస్తే వాటి లక్ష్యం దెబ్బతింటుందని ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి డిగ్రీ కళాశాల భూములు రిజిస్ట్రేషన్ కాలేదని ఇప్పుడు కళాశాల పేరు మీద భూములు ఉన్నప్పటికీ దూర ప్రాంతాల్లో ఈ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రైతులు విద్య సంస్థలు ఏర్పాటు కావాలని ఇచ్చిన భూములను నిరుపయోగంగా ఉంచి విద్యార్థులకు నష్టం చేస్తున్నారని అన్నారు. విద్యాసంస్థలు జిల్లా కేంద్రానికి వచ్చేంతవరకు పోరాటం చేస్తామని దానికి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు సహకరించాలని లేకపోతే నిరవధిక దీక్షలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వినయ్ రాజు సందీప్ సతీష్ మధు రాహుల్ నవనీత్ లు పాల్గొనడం జరిగింది.




## రాష్ట్ర అధ్యక్షుడికి మద్దతుగా భాగ్యనగర్ తరలిన కామారెడ్డి నాయకులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేస్తూ, ?15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెండింగ్‌లో పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు చేపట్టిన 48 గంటల నిరహార దీక్షకు సంఘీభావంగా కామారెడ్డి పట్టణ బీజేపీ కౌన్సిలర్ లు, నాయకులు బయల్దేరటం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ 'ఫీజుల బకాయి - బిజెపి లడాయి' పేరుతో తెలంగాణ బిజెపి నేత ఎన్. రామచందర్ రావు చేపట్టిన 2 రోజుల నిరాహార దీక్షకు యువత నుండి వెల్లువెత్తుతున్న మద్దతు వస్తుందని, విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం ఇకనైనా ఆపాలనీ, ఫీజుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు కి మద్దతుగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ కామారెడ్డి పట్టణ కౌన్సిలర్ లు, మరియు బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున తరలినట్లు తెలిపారు.



# వనమహోత్సవంలో మొక్కలు నాటిన కరీంనగర్ రూరల్ పోలీసులు

## రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి

: నీలగిరి వార్త:

దుర్షేడు గ్రామ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో కరీంనగర్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బందితో కలిసి సుమారు 100 మొక్కలు నాటారు. అదేవిధంగా చెల్లబూత్కూర్ గ్రామ చెరువు కట్టపై మరో 100 ఈత, తాటి మొక్కలను నాటారు. కార్యక్రమాల్లో గ్రామ ప్రజలు, గౌడ కులస్తులు, సర్పంచ్, విద్యార్థులు పాల్గొన్నారు. కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పాల్గొని పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.




# జమ్మికుంట కమలాపూర్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు...

## - నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్, ప్రణవ్ తోనే సాధ్యం..

: నీలగిరి వార్త:

కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జమ్మికుంట మండలం గంద్రపల్లి గ్రామం నుండి గ్రామ ఉపసర్పంచ్ బీరెందర్,50 మంది కార్యకర్తలు,కమలాపూర్ మండలం గూడూరు నుండి బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు పరశురాం, ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి వొడితల ప్రణవ్, ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, సన్నబియ్యం, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, లాంటి అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని వాటితో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పరశురాం, కార్తీక్, సీనియర్ నాయకులు సాయిని రవి, పొనగంటి మల్లయ్య, గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...





# ప్రధాన పంటల్లో సమగ్ర చీడపీడల యాజమాన్యంపై ఆర్‌పీఎల్ శిక్షణ

## తాండూర్ మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో 30 మంది రైతులకు అవగాహన

: నీలగిరి వార్త:

తాండూర్ మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో ప్రధాన పంటల్లో సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులు ఐపిఎం అంశంపై ఆర్‌పీఎల్ ఆధారిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది రైతులు పాల్గొన్నారు.పత్తి, వరి, కంది తదితర ప్రధాన పంటల్లో చీడపీడల నియంత్రణకు రైతులు సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను ఐపీఎం అవలంబించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. పంట సాగు ప్రారంభం నుంచే పొలాన్ని పరిశుభ్రంగా ఉంచడం, నాణ్యమైన ఆరోగ్యకరమైన విత్తనాలను వినియోగించడం, పంట మార్పిడిని పాటించడం, సమతుల్య ఎరువుల వినియోగం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు.పంటల్లో చీడపీడల ఉనికిని ఎప్పటికప్పుడు గమనించి, వాటి స్థాయిని బట్టి తగిన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. పురుగుమందుల వినియోగాన్ని తగ్గించేందుకు పసుపు, నీలం రంగు జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలు, కాంతి ఉచ్చులు వంటి పద్ధతులను వినియోగించుకోవాలని తెలిపారు.అదేవిధంగా చీడపీడలను నియంత్రించే సహజ శత్రు కీటకాలను సంరక్షించడం ద్వారా పర్యావరణహిత పద్ధతుల్లో పంటలను రక్షించుకోవచ్చని వివరించారు. ఒకే రకమైన పురుగుమందును పదేపదే ఉపయోగించకుండా, మందుల మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా పురుగుల్లో పురుగుమందుల నిరోధకతను తగ్గించవచ్చని పేర్కొన్నారు.సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను పాటించడం వల్ల సాగు ఖర్చులను తగ్గించడంతో పాటు పంట దిగుబడి, నాణ్యతను మెరుగుపరుచుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రౌతు సత్తయ్య, బెల్లంపల్లి మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, తాండూర్ మండల వ్యవసాయ అధికారి సుష్మ, వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, వెంకటేష్, మౌనికతో పాటు రైతులు పాల్గొన్నారు.




# గోరికొత్తపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.





## మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన.

: నీలగిరి వార్త:

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికొత్తపల్లి మండలంలో సుల్తాన్‌పూర్, కొత్తపల్లిగోరి, చిన్నకోడపాక గ్రామాల రైతు వేదికలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని అనేక ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రతి అర్హత గల కుటుంబానికి ఆహార భద్రత కల్పించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తోందని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పారదర్శకంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని అన్నారు.అనంతరం జగ్గయ్యపేట, సుల్తాన్‌పూర్, గోరుకొత్తపల్లి, చిన్న కోడెపాక, చెన్నాపూర్ గ్రామాల్లో మహిళా సంఘాలకు సంబంధించిన వివో (ఖా) భవనాల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వివో భవనాల నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి, రైతుల సంక్షేమం, పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో

# నీళ్లు ఇవ్వలేని నీటిపారుదల శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

**నాగార్జునసాగర్ నిండకపోవడానికి కారణం పోతిరెడ్డిపాడు నుంచి నీళ్లు తీసుకెళ్తుంటే ప్రభుత్వం మౌనం వహించడమే**

**తాగునీటి అవసరాల కోసం నాగార్జునసాగర్ నీటిని వదిలితే పాలేరుకు పంపించి నల్లగొండ జిల్లా ఆయకట్టుకు అన్యాయం చేసింది ఉత్తమే కదా**

**డెడ్ స్టోరేజ్‌లో కూడా రైతాంగానికి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ గారిది, బీఆర్ఎస్ ప్రభుత్వానిది**

**కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్-**

: నీలగిరి వార్త:

కోదాడ పట్టణ పరిధిలోని ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, కోదాడ నియోజకవర్గ పరిధిలోని రైతులకు వెంటనే సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, నీళ్లు ఇవ్వడం చేతకాని అసమర్థ, అవినీతి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ డ్యాంలో నీళ్లు ఉన్నప్పటికీ ఆయకట్టు ప్రాంతానికి నీళ్లు ఇవ్వకుండా, సొంత జిల్లాకు అన్యాయం చేస్తూ చంద్రబాబు మెప్పు కోసం, తుమ్మల నాగేశ్వరరావును ప్రసన్నం చేసుకోవడానికి నల్లగొండ జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. గత జూన్ నెలలో విడుదల చేసిన సాగర్ నీటిని మొత్తాన్ని ఖమ్మం జిల్లాకు పంపించిన ఘనత ఉత్తంకుమార్ రెడ్డిదేనని విమర్శించారు. ఒకవైపు నాగార్జునసాగర్‌కు గండికొట్టే విధంగా పైన పోతిరెడ్డిపాడు నుంచి ఆంధ్ర రాష్ట్రానికి 10 టీఎంసీల నీటిని తీసుకెళ్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని అన్నారు.నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్‌లలో తెలంగాణకు ఉన్న హక్కులను కేఆర్ఎంబీకి అప్పజెప్పి తెలంగాణ రైతాంగానికి, నల్లగొండ జిల్లా ప్రజానీకానికి తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. ఈ విషయంలో అవగాహన లేకుండా వ్యవహరిస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని, లేనిపక్షంలో గవర్నర్ జోక్యం చేసుకుని ఆయనను బర్తరఫ్ చేయాలని కోరారు.అలాగే ఉత్తంకుమార్ రెడ్డి నిర్వహిస్తున్న పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖల్లో అవినీతి బాగోతంపై విచారణ జరపాలని గవర్నర్‌ను కోరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రైతాంగానికి, ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని గుర్తించి తెలంగాణ రైతాంగానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఒకవైపు నీళ్లు లేక, వర్షాభావ పరిస్థితుల ప్రభావంతో రైతులు గగ్గోలు పెడుతుంటే, యాగాల పేరుతో కాలక్షేపం చేస్తూ రైతులను మభ్యపెడుతున్నారని ఆయన విమర్శించారు. రైతుల బోర్లు, బావులు ఎండిపోయి పంట పొలాలు నెర్రలు బారుతున్న సమయంలో మన నల్లగొండ జిల్లా ఆయకట్టు మీదుగానే ఖమ్మం జిల్లాకు నీళ్లు పంపించి ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితికి నీటిపారుదల శాఖ మంత్రి వైఫల్యమే కారణమని విమర్శించారు. ఎస్ఎల్‌బీసీ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పి కమిషన్ల కోసం పనులు ప్రారంభించినప్పటికీ, సరైన పరిజ్ఞానం లేకపోవడం వల్ల ఎనిమిది మంది కార్మికులు చనిపోయారని, వారి మృతదేహాలను కూడా బయటకు తీసుకురాలేని పరిస్థితి ఏర్పడిందని బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్తంకుమార్ రెడ్డి తెలంగాణకు నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం వల్ల తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి, నష్టాల్లోకి వెళ్తోందని అన్నారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం, మేడిగడ్డ కుంగిపోయిందని చెబుతూనే వచ్చే నెల జూన్ నాటికి మరమ్మతులు చేపడతామని చెబుతున్నారని అన్నారు. మరమ్మతులు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ ఇన్ని రోజులు మరమ్మతులు చేయకుండా తెలంగాణ రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డెడ్





స్టోరేజ్‌లో కూడా తెలంగాణ రైతాంగానికి నీళ్లు ఇచ్చి నీటి ఎద్దడి లేకుండా చూడగలిగిన ఘనత కేసీఆర్ గారిదేనని బిఆర్ఎస్ ప్రభుత్వాని దేనిని బొల్లం మల్లయ్య యాదవ్ కొనియాడారు.నాగార్జునసాగర్ నుంచి నీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉన్నప్పటికీ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న ఉత్తంకుమార్ రెడ్డి వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని, నల్లగొండ జిల్లా రైతాంగానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఆయన చేస్తున్న చౌకబారు రాజకీయాల వల్ల నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతమంతా దెబ్బతింటోందని, నీళ్లకు ఇబ్బంది పడే పరిస్థితి వచ్చిందని అన్నారు. భూగర్భ జలాలు పడిపోయి, నీటితో కళకళలాడే చెరువులు, జలాశయాలు ఈరోజు నెర్రలు బారుతున్నాయని తెలిపారు. దీనికి ఉత్తంకుమార్ రెడ్డి వైఫల్యం, అవగాహన రాహిత్యమే కారణమని ఆరోపించారు. కళ్లముందు నీళ్లు పోతున్నా నల్లగొండ జిల్లాకు ఇవ్వాల్సిన వాటా కూడా ఇవ్వకుండా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డికి ఆ శాఖలో మంత్రిగా కొనసాగడానికి నైతిక హక్కు లేదని అన్నారు. కావున వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కావున వెంటనే కోదాడ నియోజకవర్గ రైతులు పంట పొలాలను కాపాడుకోవడానికి, భూగర్భ జలాలు పెరగడానికి, ప్రజల దాహార్తిని తీర్చడానికి అధికారులు చొరవ తీసుకొని నాగార్జునసాగర్ నీటిని విడుదల చేయాలని బొల్లం మల్లయ్య యాదవ్ నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ పక్షాన ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.

# నారాయణపూర్ కుడికాలువ పనులు ఎక్కడ ప్రారంభించారో కాంగ్రెస్ నాయకులు చూపించాలి

## ----గంగాధర మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు



: నీలగిరి వార్త:

కుడికాలువ పనులను బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని కరీంనగర్ జిల్లా గంగాధర మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేచినేని నవీన్ రావు మాట్లాడుతూ కుడికాలువ పనులు ఎక్కడ ప్రారంభించారో ఎక్కడ బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారో కాంగ్రెస్ నాయకులు చూపించాలని సవాల్ చేశారు.రేపు ఉదయం 11 గంటలకు కుడికాలువ పనులు జరుగుతున్న ప్రాంతానికి తాము వస్తామని, అక్కడ పనులు ప్రారంభించే యంత్రాలను తీసుకొచ్చి పనులు చేయించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. తాము అక్కడే ఉండి పనులు ప్రారంభమయ్యేలా సహకరిస్తామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే కుడికాలువ పనుల్లో సుమారు 90 శాతం పూర్తయ్యాయని నవీన్‌రావు తెలిపారు. నారాయణపూర్ నుంచి ప్రారంభమయ్యే కుడికాలువ పనులు సుమారు 17 కిలోమీటర్ల మేర పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఒక బాక్స్ కల్వర్టు పని మినహా దాదాపు అన్ని పనులు పూర్తయ్యాయని చెప్పారు.బాక్స్ కల్వర్టు నిర్మాణం పూర్తయితే మదరా నగర్, వెంకంపల్లి, కురిక్యాల, ఉగ్రామాల్యాల, రంగరావుపల్లి, తాడిచెరి తదితర గ్రామాలతో పాటు బోయినపల్లి మండలంలోని గ్రామాలకు కూడా కుడికాలువ ద్వారా నీరు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.6.5 కోట్లతో బాక్స్ కల్వర్టు నిర్మాణానికి చర్యలు చేపట్టినప్పటికీ, నిర్మాణ సామగ్రి ధరలు పెరగడంతో కాంట్రాక్టర్ రీ-ఎస్టిమేషన్ కోరారని, అనంతరం రీ-ఎస్టిమేషన్ పూర్తయినా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించకపోవడంతో ఆలస్యం జరిగిందని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు గడిచినా కుడికాలువ పనుల్లో చెప్పుకోదగ్గ పురోగతి లేదని నవీన్‌రావు విమర్శించారు. "బీఆర్ఎస్ నాయకులు పనులను అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేయడం కాకుండా, ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి పనులు చేసి ప్రజలకు చూపించాలి" అని అన్నారు.ప్రతిపక్షంగా తాము ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తమ బాధ్యత అని, ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టడం, బెదిరింపులకు పాల్పడటం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని, విమర్శలకు బదులుగా కుడికాలువ పనులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మేచినేని నవీన్‌రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ లు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు విడుదలవుతున్న
# టాక్సిక్



టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్-మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్ఎల్‌పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శిఖా గోయల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. టాక్సిక్' చిత్రాన్ని తెలంగాణలో ప్రముఖ నిర్మాత, పంపిణీ దారుడు, ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు విడుదల చేస్తున్నారు.

## దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947




పేలవ ప్రదర్శనతో ఆకట్టులోకపోయిన చిత్రం

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు.

## ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో కేవలం నాలుగు రోజుల్లోనే 38 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడంతో అనేక ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి.

ఏపీ, తెలంగాణలోని పలు ప్రధాన కేంద్రాల్లో ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు మంచి స్పందన రావడం చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి నాలుగు రోజుల్లో రూ.100 కోట్ల గ్రాస్ మైలురాయిని చేరుకున్న 'ఇరుముడి' ఇప్పుడే తన రికార్డుల వేటను ప్రారంభించినట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకెన్ని అరుదైన రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.

# దృశ్యం-4 కూడా తెరకెక్కడం ఖాయం

స్పష్టత ఇచ్చిన నిర్మాత ఆంటోనీ

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు సరికొత్త నిర్వచనం ఇచ్చిన 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించగా, తాజాగా ఈ ఫ్రాంచైజీలో నాలుగో భాగంగా 'దృశ్యం 4' తెరకెక్కనున్నట్లు చిత్ర ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ అధికారికంగా ప్రకటించారు. మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్ మరోసారి తన అత్యంత శక్తివంతమైన, ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసిన 'జార్జ్‌కుట్టి' పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను సరికొత్త ఉత్కంఠలోకి నెట్టింది. ఈ నేపథ్యంలో కేరళలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ మాట్లాడుతూ.. 'దృశ్యం 4' చిత్రాన్ని కచ్చితంగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సిరీస్‌ను అద్భుతమైన మలుపులతో నడిపించిన మాస్టర్ మైండ్ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించనుండటంతో అంచనాలు అంబరాన్ని అంటుతున్నాయి. మొదటి భాగం నుంచి ప్రతి సీక్వెల్‌లోనూ తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం జార్జ్‌కుట్టి పోలీసులను, చట్టాన్ని ఏ విధంగా బురిడీ కొట్టించాడనే కథాంశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచాయి. ఇప్పుడు నాలుగో భాగం ప్రకటన రావడంతో.. జార్జ్‌కుట్టి ఈసారి ఏ స్థాయి సవాళ్లను ఎదుర్కోబోతున్నాడు, ఎలాంటి మైండ్-బ్లోయింగ్ ట్విస్టులతో కథను నడిపించనున్నాడనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు మరియు షూటింగ్ షెడ్యూల్ అధికారికంగా వెల్లడి కానున్నాయి.



## తెలుగులో విడుదలవుతున్న 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'

మలయాళ సినీ పరిశ్రమలో సంచలన విజయాలను నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సరికొత్త ఫీల్-గుడ్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బెత్లెహెమ్ కుడుంబ యూనిట్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' అనే పేరుతో రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఘనంగా విడుదల చేయబోతుంది.

యువ కథానాయకుడు నివిన్ పౌలి హీరోగా, సెన్సేషనల్ నటి మమితా బైజు నాయికగా నటించిన ఈ చిత్రానికి గిరీష్ ఎ.డి. దర్శకత్వం వహించారు. కేరళలో ఓణం కానుకగా విడుదలైన ఈ సినిమా అంచనాలకు మించి భారీ వసూళ్లను రాబట్టడమే కాకుండా, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షాన్ని అందుకుంది. ముఖ్యంగా నివిన్ పౌలి నటన మరియు మమితా బైజుతో ఆయన ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో కట్టుపడేసింది. ఇక 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు అత్యంత దగ్గరైన మమితా బైజు నటిస్తున్న మరో చిత్రం కావడంతో టాలీవుడ్‌లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భావనా స్టూడియోస్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫ్యూచర్ రన్-అప్ సహకారంతో మైత్రీ రిలీజ్ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. మలయాళంలో తిరుగులేని విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా కచ్చితంగా అలరిస్తుందని చిత్రయూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్





ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్

Cinema




Madness